కర్నూలు | నంద్యాల వార్త

22 అక్టోబర్ 2025 బుధవారం పేజీలు 4

కార్తిక మాసం ఏర్పాట్లపై అధికారులతో.. సమీక్ష సమావేశం..!

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్21,ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో అక్టోబరు 22నుండి నవంబరు 21వరకు జరుగనున్న కార్తికమాసోత్సవాల ఏర్పాట్లపై మంగళవారంనాడు శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు అయా శాఖల ఆధికారులతో సన్నాహక సమావేశం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు ఈక్రమంలోనే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు,పాతళగంగ వద్ద పుణ్యస్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు,కార్తికమాసమంతా గర్భాలయ అభిషేకాల నిలుపుదల,కార్తికమాసంలోని సోమవారాలలో లక్షదీపోత్సవం-పుష్కరిణి హారతి,కార్తిక పౌర్ణమి రోజున పుణ్యనదీహారతి, జ్వాలతోరణం , లక్షదీపోత్సవం, పౌర్ణమినాటి జ్వాలతోరణం,అక్టోబరు 31 వ తేదిన జరిగే కృష్ణమ్మహరతీ,నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18న జరిగే తేపోత్సవం ఏర్పాట్లపై కూడా క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాలను ఆదేశించారు.ఏర్పాట్లన్ని కూడా ముందస్తుగానే పూర్తి చేయాలని ఆదికారులను ఆదేశించారు. అదే విధంగా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉభయదేవాలయాల ప్రధానార్చ కులు, అధ్యాపక,డిఈఓ ఆర్.రమణమ్మ,ఈఈ నరసింహారెడ్డి, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పూర్తి చేయండి కలెక్టర్ డా.సిరి

: నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ పనులపై సమీక్ష

కర్నూలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త : నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఏపీఐఐసి ప్రాజెక్టులు, భూ సేకరణ అంశాలపై ఏపీఐఐసి, రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు నీటి సరఫరా పైప్‌లైన్‌కు సంబంధించిన మూడు కిలోమీటర్ల భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ ఫైల్‌ను సర్కులేట్ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డ్రోన్ సిటీకి సంబంధించిన అప్రోచ్ రోడ్ నిర్మాణానికి పెగ్ మార్కింగ్ పనులను చేపట్టాలని ఏపీఐఐసి జెడ్ఎమ్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కూడా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసి జెడ్ఎమ్ మధుసూదన్ రెడ్డి, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..కార్తీకం..!

- శివ కేశవులకు ప్రీతిపాత్రం..కార్తీకం..
- కార్తీక దీపం..క్రాంతి స్వరూపం..
- ఈ నెలంతా పవిత్రమైనదే.
- శైవ, వైష్ణవ ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ..
- 30 రోజుల పాటు దీపారాధన..
- నేటి నుండి కార్తీక మాసం...

కోసిగి, ప్రభాతవార్త

శివ, కేశవులకు ప్రీతిపాత్రం:
ఆషాడ మాసంలో యోగనిద్రలో పవళించిన శ్రీ మహావిష్ణువును ఈ కార్తీకమాసంలో తులసీదళాలతో పూజిస్తారు.. పరమ శివుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, బిల్వపత్రాలతో పూజలు నిర్వహిస్తారు. "ఓం నమో భగవతే రుద్రయా.. నమస్తే రుద్రయా..స్తవ ఉత్తోత ఇష్టేయే నమహ:" అంటూ లింగాకార భోళా శంకరుడికి అభిషేకాలు చేస్తారు.. ఇందులో పంచామృతాభిషేకం శ్రేష్ఠమైనది. కార్తీక పౌర్ణమినాడు కొందరు ప్రత్యేకంగా కేదరేశ్వర వ్రతం చేసారు. నదులు, చెరువుల్లో స్నానం ఆచరిస్తారు. ఉసిరిక పూజలు, వనభోజనాలు, ఉపవాసం చేయడం, యమ ధర్మరాజు ప్రీత్యార్థం కార్తీక దీపాలు వెలిగించడం ఈ మాసంలోనే సాగుతుంటాయి.. ఈ మాసం ఉల్లాసానికి, ఉత్తేజానికి ప్రతీక..యోగానికి, ధ్యానానికి మహోత్తరమై మాసం..

కార్తీక మాసం విశిష్టత:
హిందువులందరూ కార్తీక మాసాన్ని అత్యంత పవిత్రమైందిగా విశ్వసిస్తారు. ఈ మాసంకు ఉన్న విశిష్టత దేనికీ లేదు. ఈ మాసంలో కార్తీక పౌర్ణమి ఎంతో ప్రాధాన్యం ఉన్న రోజు.. వైష్ణవ సంబంధ పండుగలు వైష్ణవ ఆలయాల్లో, శైవ సంబంధమైన ఉత్సవాలు శివాలయాల్లో జరగడం సర్వ సాధారణం. ఆ బేధాలు లేకుండా శివ, కేశవులను ఒకే రీతిన అర్చన చేయడం కార్తీక పౌర్ణమి ప్రత్యేకత, పౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం ద్వారా దారిద్ర్యం తొలగిపోతుందని భక్తులు విశ్వసిస్తారు. పౌర్ణమి రోజున లింగాకార శివునికి అభిషేకం చేయడం వల్ల ఆయుస్సు పెరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు లలితాదేవిని సహస్ర నామాలతో పూజిస్తే సకల ఐశ్వర్యాలు లభిస్తాయి. కార్తీకపౌర్ణమి రోజున తులసీ కోటలో తులసీ మొక్కతో పాటు ఉసిరి కొమ్మ పెట్టి, తులసీ చెట్టు పక్కన రాధాసమేత కృష్ణుడి పటాన్ని పెట్టి పూజిస్తే పెళ్లికాని వారికి వివాహయోగం కలుగుతుందని పెద్దలు చెబుతారు. ఉదయాన్నే లేవడం. స్నానాలు చేయడం క్రమ శిక్షణగా మారుతుంది..

తులసీ కళ్యాణం:
కార్తీక మాసంలో తులసీ కళ్యాణం జరపడం విశేషం.. తులసీదేవి జన్మదినం కార్తీకపౌర్ణమి.. ఈ రోజు లక్ష్మీదేవి అంశ అయిన తులసీ మొక్క వివాహం మహావిష్ణు రూపమైన అశ్వత్థవృక్షంతో జరపడం సంప్రదాయం..(కొన్ని ప్రాంతాలలో ఉసిరిక కొమ్మ, చెరకుగడను కూడా అశ్వత్థా వృక్షానికి మారుగా వాడుతుంటారు). జన్మలో ఒకసారైనా ఈ కళ్యాణం చూసి తీరాలని పెద్దలు చెబుతారు..

శివ పూజలే ప్రత్యేకం:
కార్తీక మాసంలో ప్రతి సోమవారం శివుడి ఆరాధన విశిష్ట ఫలితాన్ని ఇస్తుందని పండితులు చెబుతున్నారు. నవంబరు 1న ఏకాదశి నాడు సత్యనారాయణ వ్రతం, 2న క్షీరాబ్ది ద్వాదశి రోజు తులసీ పూజ చేస్తే ధన ప్రాప్తి, సమస్త సౌభాగ్యాలు సిద్ధిస్తాయని ప్రతీతి. 4న కార్తీక చతుర్ధశి(వైకుంఠ చతుర్ధశి) నాడు 365 దీపాలు వెలిగించి పూజలు చేస్తే ఏడాది పాటు చేసిన పూజా ఫలం సిద్ధిస్తుందట. ఇక 5వ తేది కార్తీక పౌర్ణమి నాడు శివాలయం ఎదుట దీపారాధన చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెబుతున్నారు. ఆరుద్ర నక్షత్రం రోజున, సోమవారం నాడు కార్తీక పున్నమి నాడు రుద్రాభిషేకం...

• వివరాలు 2లో

"మహిమాన్వితమైన కార్తీక మాసం ఎంతో పవిత్రం..శుభకరం..ఈ కార్తీకమాసం చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసం. శరదృతువులలో రెండోవది.. పౌర్ణమి నాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి కార్తీకమనే పేరు వచ్చినట్లు పురోహితులు తెలుపుతున్నారు. హరిహరాదులకు ప్రీతికరమైన ఈ మాసంలో భక్తులంతా కఠిన నిష్టతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో పాడ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్ధశి, ఏకాదశి, ద్వాదశి తిధులలో శివపార్వతుల అనుగ్రహం కోసం భక్తులు విశేష పూజలు చేస్తుంటారు"..

"శైవ సంప్రదాయాన్ని అనుసరించే వారెక్కువగా శివపూజలు నిర్వహిస్తారు. వైష్ణవ సంప్రదాయంలో నడుచుకునే వారు విష్ణు ప్రతిరూప ఆలయాల బాటపడుతారు..మరి శివ, కేశవులిద్దరు కలిసి పూజలందుకునే సందర్భం ఏదైనా ఉందా అంటే అదే కార్తీక మాసం. నేడు బుధవారం నుంచి 30 రోజుల పాటు శివుడికి, విష్ణువుకు నిష్టతో పూజలు చేస్తారు. అందుకే ఈ మాసంలో శైవ, వైష్ణవ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి.. ఈ మాసంలో 30 రోజులు దీపారాధన ప్రత్యేకం. దీపారాధన చేయడం ద్వారా భక్తులు పుణ్యాన్ని ఆశిస్తారు. జిల్లాలోని ఆలయాలు దీపకాంతులతో శోభిల్లనున్నాయి..దైవ నామస్మరణలతో జిల్లా పులకరించనుంది"..

సమాజంలో ఆదరణ.. అమరవీరుల సంస్మరణ..!

- నేటి నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల త్యాగాలపై.. చర్చవేదికలు..
- ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైన జిల్లా పోలీసుశాఖ..

కోసిగి, అక్టోబరు 21, ప్రభాతవార్త ఏటా పోలీసు అమరులను స్మరించుకుంటూ నిర్వహించే పోలీసు అమరవీరుల వారోత్సవాలు ఈనెల 21 బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి.. అమర పోలీసులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేలా జిల్లా పోలీసు శాఖ సిద్ధమయ్యింది..

జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌసిక్ పర్యవేక్షణలో ఈ నెల 21వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు.. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యం.. 1959వ సంవత్సరం అక్టోబరు 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ అక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు.. భారీ సంఖ్యలో చైపా సైనికులు భారత సరిహద్దులోకి చొరబడి ఒక్కసారిగా మన సిఆర్‌పిఎఫ్ జవాన్‌లపై విరుచుకపడ్డారు.. సంఖ్యా బలం తక్కువుగా ఉన్నప్పటికీ భారత్ జవాన్‌లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు.. దేశం కోసం అసువులు బాసారు.. ఈ ఘటన పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబరు 21వ తేదీ పోలీసుల అమర వీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు.. ఇక పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గురించి రోజువారి కార్యక్రమాలను జిల్లా అధికారులు వివరిస్తున్నారు..

21న అమరవీరుల సంస్మరణ దినం: ఈ నెల 21న కర్నూలు జిల్లా కేంద్రంలో పోలీసు పెరేడ్ మైదానంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించనున్నారు..

మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘీక శక్తులతో పాటు విధి నిర్వహణలో భాగంగా అల్లర్లు, అలజడుల్లో అలాగే కరోనా నియంత్రణలో కీలక విధులు నిర్వర్తించి ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళ్లులు అర్పించనున్నారు.. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు..22 నుండి 30 వరకు వివిధ ధశల్లో కార్యక్రమాలు..

పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల సందర్శన..అమరుల సేవలను వివరించడం:
ఈ నెల 22 నుండి 30వ తేది వరకు పోలీసు స్టేషన్ పరిధిల్లోని గ్రామాలు, పట్టణాలను పోలీసులు సందర్శంచనున్నారు.. ముఖ్యంగా పోలీసు..

• వివరాలు 2లో

పోలీసు అమరవీరులకు.. ఘనంగా నివాళులు

: విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం : మంత్రి టీజీ

కర్నూలు, అక్టోబర్ 21 ప్రభాతవార్త: విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 191 మంది పోలీసులకు ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఐదుగురు పోలీసులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. పోలీసులు ప్రజల రక్షణలో ముందుండి శాంతిభద్రతలను కాపాడుతున్నారని, దేశం మరియు రాష్ట్రం పోలీసింగ్ వ్యవస్థలో అనేక సాంకేతిక మార్పులు తీసుకువచ్చిందన్నారు. అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "ఆగస్టు 15, జనవరి 26 లా అక్టోబర్ 21నూ అందరూ గుర్తుంచుకోవాలి. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించడం అత్యున్నత త్యాగం" అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ "1959లో లధఖ్‌లోని హాట్ స్ప్రింగ్ వద్ద 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు ధైర్యంగా పోరాడి వీరమరణం పొందారు. అదే మొదటి పోలీసు అమరవీరుల దినోత్సవానికి కారణమైంది" అన్నారు. దేశ భద్రత, అంతర్గత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేసే త్యాగాలు అమోఘమని తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ మాట్లాడుతూ "పోలీసు విధులు అత్యంత కఠినమైనవి. ప్రజల ప్రాణ, మాన, ధన రక్షణలో ఎటువంటి సంకోచం లేకుండా ముందుకు వెళ్తున్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవడం మనందరి బాధ్యత" అన్నారు. తరువాత రాష్ట్రవ్యాప్తంగా వీరమరణం పొందిన 191 మంది పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా చదివి వినిపించారు. వారందరికీ నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరవీరుల కుటుంబ సభ్యులు యుడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం, కె. రాముడు లను శాలువాలు, పూలమాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ బస్తి పాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్రబాబు, పోలీసు వెల్ఫేర్ అధికారి డా. స్రవంతి, పోలీసు సంఘం అధ్యక్షుడు నాగరాజు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ కోటాలో..వాటాలా..!?

- పట్టుకున్నవి గోరంతే.. వెళ్లిపోతున్నవి కొండంత..!
- అక్రమ దందాకు సహకరిస్తున్న కొందరు అధికారులు
- గోనెగండ్ల మండలంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం తరలింపు
- యథేచ్ఛగా చౌక బియ్యం అక్రమ రవాణా..
- గోనెగండ్ల, ఎమ్మిగనూరు గ్రామీణ పరిధి కేంద్రంగా.. వ్యాపారాలు
- అక్రమ రేషన్ వ్యాపారం పై విజిలెన్స్ జాడేది..?

ప్రభుత్వం ఏదైతే ఏమి.. అధికారులు ఎవరుంటే మాకేమి మా అక్రమ వ్యాపారానికి అడ్డుపడేదెవరు? ఎప్పటి నుంచో వ్యాపారం చేసుకుంటున్నాం.. కొత్తగా వ్యాపారంపై దాడులు చేసి సీజ్ చేసినా ఏమవుతుంది? ఇదీ రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం చేసే వారి తీరు. పబ్లిక్ గా పట్టపగలే రేషన్ బియ్యాన్ని రవాణా చేసుకొని తూకం వేసుకొని గోడౌన్లో నింపుకునే పరిస్థితి గొనెగండ్ల మండలంలో కనిపిస్తోంది. యథేచ్ఛగా గొనెగండ్ల మండలం, ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతున్నా అడ్డుకట్ట వేసే వారే లేరనే విమర్శలు ఉన్నాయి. పలుమార్లు అధికారులు దాడులు నిర్వహించినప్పటికీ అవి నామమాత్రమేననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద ప్రజల ఆకలి తీర్చడంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న పౌరసరఫరాల సేవలలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయి. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం ప్రక్కదారిలో అవధులు దాటుతున్నాయి.

కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బియ్యాన్ని సేకరించి వాహనాల ద్వారా గొనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న గదులకు తరలిస్తున్నారు. పట్టపగలే గ్రామాల్లో బయట తూకం వేసి యాథేచ్ఛగా గదుల్లో లోపల అమరుస్తున్నారు. ఎక్కువ మొత్తం కాగానే లారీల ద్వారా దూర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నారు. పలుమార్లు అధికారులు దాడులు నిర్వహించినా అక్రమ వ్యాపారం, రవాణా జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో అధికారుల పట్ల పలు రకాల విమర్శలు, అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయనే విమర్శలు కూడా అదే స్థాయిలో వినపడుతున్నాయి. జిల్లా కేంద్రంగా జిల్లా పరిధిలోని దాదాపు అన్ని ప్రాంతాల నుంచి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం కొనసాగుతోందని జోరుగా ప్రచారం జరుగుతోంది. గొనెగండ్ల కేంద్రంగా మూడు పువ్వులు ఆరు కాయలు లాగా కొనసాగుతున్న అక్రమ రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడేనా..అధికారులు పూర్తి స్థాయి నిఘాపెట్టి అరికడతారా అనే విమర్శలకు సమాప్తం పలికేలా అధికారులు చర్యలు తీసుకుంటారో.. లేదో చూడాలి.? ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి..

• వివరాలు 2లో

శ్రీశైలంలో ఘాట్‌రోడ్డులో.. కారు-బస్సు డీ..

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు21, ప్రభాతవార్త శ్రీశైలం ఘాట్‌రోడ్డులో విజయవాడ వైపు వెళ్తున్న ఆర్.టి.సి బస్సు, బెంగుళూరు నుండి శ్రీశైలం వస్తున్న కారు శిఖరేశ్వరం మూల మలుపు వద్ద ఎదురెదురు డీ కొన్నాయి. కారులో ప్రయాణిస్తున్న నలు గురు వక్తులు మల్లన్న దర్శనంకు వస్తు ప్రమాదవశాత్తు గాయల పాలైయ్యారు. గాయపడ్డ వారిలో ప్రభావతి, రవికుమార్, బాస్కర్, తేజశ్విని అను వారు బెంగుళూరు వాస్తవ్యులు. వీరిని సంఘటప స్థలం నుండి 108 వాహనంలో సుండిపెంట వైద్యశాలకు ప్రథమ చికిత్సకోరకు తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు కర్నూలుకు తరలించారు.మూల మలుపు వద్ద కారు నడుపుతున్న వ్యక్తి వేగంను అదుపు చేయలేక బస్సును డీ కొట్టినట్లు తెలిసింది.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకోని దరా ర్యప్తు చేస్తున్నారు.

అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

: పోలీసుల సేవలు సమాజనకు అదర్శం

నంద్యాల, అక్టోబరు 21, ప్రభాతవార్తప్రతినిధి : విదినిర్వహలో పోలీసులు తమ ప్రాణానలు సైతము లెక్క చేయకుండా తమ ప్రాణాలను తృణాప్రాయంగా అర్పించిన వీరుల సేవనలు చిరస్మరణమని వారి సేవలు సమాజమునకు అదర్శమని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. మంగళవారము పోలీసుల అమరవీరులు దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక (బొమ్మలసత్రము)లో పోలీసు అమరవారుల సంస్కరణ వేడుకులు జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రదాన అతిదులుగా జిల్లా కలెక్టరు రాజకుమారి, మూడవ అదనపు న్యాయమూర్తి అమ్మన్నరాజు తదితరుతు హజారైనారు. ముందుగా పేరేడ్ కమాండర్ జి.బాబు నుండి కలెక్టరు యస్‌పి గౌరవ వందనము స్వీకరించారు. అనంతరము ఎర్ డియస్‌పిశ్రీనివాసురావు, విదినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులు అమరవారుల వివరాలను అందరిక వివంచారు. ఈసందర్భములో కలెక్టరు మాట్లాడుతూ పోలీసుల ఉద్యోగం అత్యంత కష్టతరమైనదిన పగలు రాత్రి ఎండ వాన లేడాలేకుండా విదులు నిర్వర్థించడము పోలీసుల నిత్య జీవితములో ఒక బాగమైదని అన్నారు. సమాజములు శాంతి భద్రతలను కాపాడుకుంటు ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా తమ అరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాద్యతలను సమన్వయపరచడము ఎంతో సవాల్‌గా ఉంటుందన్నారు. టెక్నాలజీ వేగంగా అబివృద్ధి చెందతున్న ఈకాలంలో సైబర్ నేరాగాను అరికట్టడానికి అదునాతనసాంకేతిక పరిజ్ఞనాని వినియోగించుకోవాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ మరింత సమర్థవంతముగా అమలు చేసి పోలీసు స్టేషన్‌లకు ఓర్పుతోవిని పరిస్కరిం చేందుకు కృసి చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టరుగా బాద్యతలు స్వీకరించిసంవత్సరం నాలుగు నెలలు పూర్తియిన నేపథ్యంలో పోలీసు శాఖ అందించిన సహకారము విశేసమన్నారు. వారి కృసి జిల్లాలోశాంతిభద్రతల పరిరక్షణ కు కీలకమైందని కలెక్టరు ప్రశంశించారు. జిల్లా యస్‌పి సునీల్ షేరానా మాట్లాడుతూ పోలీసు ఉద్యోగము ఎంతో కష్టాసాద్యమైనదిన ఎండ వాన గాలి చలి మంచు పగలు రాత్రి తేడా కుండా ప్రజల భ్గదత కోసం పోలీసు సిబ్బంద ఇనిరంతర విదులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇటీవల విది నిర్వహణలో ప్రాత్యాగం చేసిన హైదరాబాద్ చెందిన కానిస్టేబులను స్మరించుకుంటూ పోలీల సేవలు సమాజ రక్షణలో అపారమైనవని

పేర్కొన్నారు. 1959అక్టోబరు 21న లడఖ్‌లో హాట్‌స్ప్రింగ్ ప్రాంతములో చైనా దాడిని ఎదుర్కొంటూ వీరమరణం పొందిన 10మంది సిఆర్‌పియఫ్ జవాన్లు పోలీసు అమరవారుల దినోత్సవానికి ప్రేరుపణగా నిలిచారని గుర్తు చేశారు. స్వాతంత్రము తర్వాత దేశ రక్షణకోసం ప్రాణత్యాగం చేసిన పోలసీఉల సిబ్బందిని స్మరించుకుంటూ ప్రలతి సంవత్సరము అక్టోబరు 21న పోలీసు అమరవారుల దినోత్సవము నిర్వహిస్తున్నామన్నారు. అమరవీరుల కుటుంబాలను అదర్శముగా తీసకుని వారి సమస్యల పరిస్కారానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని యస్‌పి చెప్పారు. మూడవ అదనపు న్యాయ మూర్తి మాట్లాడుతూ విది నిర్వమణలో అమరులైన పోలీసు సోదరులను స్మరించుకోవడము వారి కుటుంబసభ్యులను సన్మానించడము అత్యంత గర్వించ దగ్గర విషయమన్నారు.

రేషన్ కోటాలో..వాటాలా..!?

(మొదటి పేజీ తరువాయి) : గొనెగండ్ల, ఎమ్మిగనూరు మండల పరిధిలోని గ్రామాల్లో రేషన్ డాన్ వ్యవహార శైలి పై అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యం వ్యాపారం జరుగుతున్నా అక్కడి అధికారులు ఏందుకు పట్టించుకోవడం లేదని పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిరుపేదలకు అందవలసిన బియ్యాన్ని సక్రమంగా అందేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. మరి అధికారులు ఆ దిశగా దృష్టి సారిస్తారో.. చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారో..? వేచి చూడాల్సి ఉంది. అధికారుల అండతోనే..? ఒకవైపు అధికారపార్టీ చోటా నేతల అండదండలు, ఇంకో వైపు పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం మాఫియాకు కలిసొచ్చిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారపార్టీ చోటా నాయకుల అండదండలుండటం కారణమో, లేక అధికారులకు అడిగినంత అందుతుందో తెలియదు కాని ఆవైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. కొన్నిచోట్ల వారి సహకారంతోనే అక్రమంగా బియ్యం తరలింపు అంతా సాఫీగా సాగుతున్నదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రవాణా మార్గంలో ఎక్కడికక్కడ మూముళ్లు ముట్టజెప్పడం కారణంగానే రేషన్ షాపుల వద్ద నుంచి బియ్యాన్ని మిల్లులకు బహిరంగంగా తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇందుకు అధికారులు అండతోనే జరుగుతుందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

వ్యాపారంగా మారిన దందా..! గొనెగండ్ల, ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాల్లో కొందరు రేషన్ బియ్యం దందాను ఒక వ్యాపారంగా మార్చుకున్నారు. లబ్ధిదారుల నుంచి ఉచిత బియ్యం సేకరణకు అక్రమార్కులు గ్రామాల్లో ఏకంగా ఏజెంట్లనే నియమించుకుంటున్నారు. సేకరించిన బియ్యాన్ని గొనెగండ్ల మండలం గాజులదిన్నె రహస్య ప్రాంతాల్లో నిల్వచేసి అదనుచూసి అధికారుల కళ్లు కప్పి లారీలు, వ్యాన్లలో తరలిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో మన బియ్యానికి మంచి డిమాండ్ ఉంది. గొనెగండ్ల, ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ కార్డుదారుల నుంచి కిలోకు తక్కువ ధరకు కొని లారీలకు లారీలు రాత్రికి రాత్రే సరిహద్దులు దాటిస్తున్నారు. ఒక లారీ లోడు బియ్యాన్ని ఆవతల వైపు దాటిస్తే రూ. లక్షల్లో వచ్చినట్లే. పెద్ద మొత్తంలో జేబులు నిండుతుండడంతో వారు దీనిని బంగారు గుడ్లు పెట్టే బాతులా భావిస్తున్నారు. అక్రమ రేషన్ వ్యాపారం పై విజిలెన్స్ జాడేది..? జిల్లాలో విజిలెన్స్ విభాగానికి కన్ను లోట్ట పోయిందా.?అసలు ఆ విభాగంలో అధికారులు ఉన్నారా.? ఉంటే నెలకు ఎన్నిసార్లు తనిఖీలు చేస్తున్నారు.. ప్రభుత్వ ఆదాయంకు గండి పడకుండా చూస్తున్నారా..? అనే విషయాలను పరిశీలిస్తే.. అధికారులు విజిలెన్స్ ను వదిలి.. విజి"లెన్స్" గా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో విజిలెన్స్ అధికారులుగా పనిచేసిన కొంతమంది ఆక్రమ వ్యాపారస్థులతో చేతులు కలిపి అందిన కాడికి దండుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత విజిలెన్స్ శాఖను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారు. ఆవినీతిని కూకటి వేళ్లతో పెకలించి వేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం ప్రభుత్వ కార్యాలయాలు, పౌరసేవల్లో ఆవినీతిని నిరోధించేందుకు ఏ. సి. బి కృషి చేస్తుంది. దీంతో ఆవినీతి పై ఫిర్యాదులు వస్తుండటంతో ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసింది. ఈ ఫీర్యాదులను స్వయంగా ఆయా శాఖల అధికారులకు ఆదేశించడం జరుగుతోంది. అయితే ఫీర్యాదులు అందుకున్న శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కోడుతూ కోట్ల రూపాయలు దండుకుంటున్న ఆక్రమార్కులకు ఆడ్డుకట్ట వేయాల్సిన అధికారులు కాలు కదపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గొనెగండ్ల, ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం పై ఇప్పటి వరకు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమోతున్నాయి. ఆక్రమ వ్యాపారస్థులతో చేతులు కలిపి అందిన కాడికి దండుకోని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సమాజంలో ఆదరణ..అమరవీరుల సంస్మరణ..!

(మొదటి పేజీ తరువాయి) : అమరుల నివాస ప్రాంతాలకు వెళ్ల వారు చదివిన పాఠశాలలను సందర్శించి అమరుల ఫోటోలు పెట్టుకునేలా సూచించడం జరుగుతుంది.. ఇదే గ్రామంలో ఏదైన రోడ్డు తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనల్విడం.. అమరుల ఫోటోలకు నివాళ్లలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం.. వారి సేవలను కొనియాడనున్నారు..

24 నుండి 27 వరకు చర్చా వేదికలు.. వక్తృత్వపు పోటీలు:- ఈ నెల 24 నుండి 27వ తేది వరకు మారుతున్న కాలంలో పోలీసు పాత్ర అలాగే మహిళా భద్రతలో పోలీసు పాత్ర అంశాలపై జిల్లా వ్యాప్తంగా చర్చావేదికలు, విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించనున్నారు..

26న పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే చిత్రాలు ప్రదర్శనలు: సమాజ భద్రత కోసం అంసాఫీక శక్తుల పీడ విరుగుడు అలాగే పోలీసుల త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు బ్రేవరీస్ చిత్రాలను ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా సినిమా హాల్‌లలో అలాగే స్థానిక కేబుల్ టీవిలలో ప్రదరి ్శంచనున్నారు..

26-27 తేదీలలో ఓపెన్ హౌస్‌లు నిర్వహణ:- ఈ నెల 26,27 తేదీలలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్‌ల స్థాయిలో ఓపెన్ హౌస్‌లు నిర్వంచనున్నారు.. పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాలు, సాధనాలు, పరికరాలను ప్రదర్శించి విద్యార్తులు, ప్రజలకు అవగాహన చేయ నున్నారు.. అంతేకాక పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వాహణ గురించి తెలియజేయనున్నారు..స్టేషన్‌లో పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలు ఉంచి అందరికి వాటి గురించి వివరించనున్నారు.. పోలీసు దర్యాప్తులల్లో కీలక భూమిక పోషించే డాగ్స్ బృందం విన్యాసాలు ప్రదర్శించనున్నారు..

28న వైద్య శిబిరాలు, రక్తదానాలు:- జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు తమ పరిధుల్లో ఈ నెల 28న వైద్య శిబిరాలు, రక్తదానాల కార్యక్రమాలు నిర్వహించి సామాజిక సేవను చాటనున్నారు..

28నుండి 30 వరకు పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు:- ఈ నెల 28 నుండి 30 వరకు పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు.. పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే పాటలు ఆలపించనున్నారు..

29వ తేదిన పోలీసుల త్యాగాలపై సెమినార్..సాంస్కృతిక కార్యక్రమాలు:- విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు గురించి ఈ నెల 29వ తేదీన సెమినార్లు, ఉపన్యాసాలు నిర్వహించనున్నారు.. సమాజం కోసం పోలీసులు చేస్తున్న సేవలు, విధులు, త్యాగాలు గురించి చిరు నాటికలు, పాటల రూపంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు..

30న పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులకు సన్మానం:= ఈనెల 30న పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులను గుర్తించి వారికి సన్మానం చేయడం వారి సేవలను ప్రశంసి, వారికి సత్కారం చేయనున్నారు..

31న సమైక్యతా దినం:- సమైక్యత భావాన్ని చాటుతూ ప్రజల సహకారంతో ఈ నెల 31న జిల్లా వ్యాప్తంగా సమైక్యతా దినం పాటించనున్నారు.. ఈ నెల 31వ తేదీన పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగించనున్నట్లు జిల్లా పోలీసు అధికారులు వివరిస్తున్నారు..

సేవలు అమరం:-

"'శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాణాలు ఫణంగా పెట్టిన అమరులారా..!
దేశ, సమాజహితానికి ఊపిరొదిలిన వీరులారా..!
కర్తవ్యం కోసం కుటుంబానికి దూరమైన త్యాగధనులారా..!
బాధ్యత కోసం బాంధవ్యాలు త్యాగం చేసి బాధలు దిగమింగిన దేశ భక్తులారా..!
భీకర పోరులో అసువులు బాసిన అమరులారా.. మీకు సెల్యూట్"..!

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయాలని ఎంపీడిఓకు వినతి

బనగానపల్లె, అక్టోబర్ 21, ప్రభాతవార్తః బనగానపల్లె పట్టణంలోని ఎంపీడిఓ కార్యాలయం నందు మంగళవారం ఎంపీడివో బాలాంజనేయులుకు నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అందరం దేవరాజు వినతిపత్రం సమరి ్పంచారు. దేవరాజు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా దివ్యాగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయడంలో మొండిచేయి ఎదురవుతుందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు 15 సంవత ్సరాలుగా రాష్ట్రంలో ఖాళీగా దివ్యాంగుల పోస్టులను భర్తీచేయకుండా దివ్యాంగులను మనోవేదనకు గురిచేస్తున్నారన్నారు. కేవలం డిసెంబరు 3న వికలాంగుల దినోత్సవం రోజు మాత్రమే అధికారంలో ఉన్న పార్టీలు వికలాంగుల బ్యాక్‌లాగ్‌పోస్టుల గురించి, వికలాంగుల సంక్షేమం గురించిమాట్లాడుతారని తరువాత వికలాంగుల సంక్షేమం మాట్లాడడం మానేస్తారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేలాది దివ్యాగ బ్యాక్‌లాగ్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీచేయకపోతే నవంబర్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నాకు సిద్ధమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు దస్తగిరి మోహన్, మండల దివ్యాంగ జేఏసీ నాయకులు మద్దిలేటి, సాధిక్, శీలన్న, ఓబులేసు, గుర్రప్ప, గోవింద్ వికలాంగులు పాల్గొన్నారు.

కమనీయం..కార్తీకం..!

(మొదటి పేజీ తరువాయి) : చేసి బిల్వదళాలతోనూ, రుద్రాక్షాలతోనూ పూజించిన వారికి అత్యంత సౌభాగ్యాలు సిద్ధిస్తాయని కార్తీక పురాణం చెబుతోంది..

దీపారాధన:- కార్తీక మాసంలో దీపారాధన చేయడం మహా మహోన్నతమైనది. శివాలయాల్లో లేదా గృహంలోనైనా తెల్లవారుజామున లేదా సాయంకాలంలో దీపారాధన చేస్తే దైవానుగ్రహం లభిస్తుంది. ఎవరైనా సరే కార్తీకమాసంలో తెలిసి లేదా తెలియకుండా ఎక్కడైనా దీపం పెట్టినా వారి సర్వ విధ పాపాలు హరిస్తాయని పురాణాల కథనం.. జ్ఞానం, మోక్షం, ఐహాన శ్రేయస్సు, శుభ ఫలితాలు కలుగుతాయని, కార్తీక దీప దానం వల్ల నరక ప్రాప్తి నివారణ కలుగుతుందని భక్తుల విశ్వాసం. స్త్రీలకు విశేష ఫలప్రదం, బంగారు, దీపం, నవధాన్యాలు, అన్నం, మంచినూనె వంటి వాటిలో దేనిని దానం ఇచ్చినా ఐదోతనం బలంగా ఉంటుందని మహిళలు ప్రగాఢంగా విశ్వాసిస్తారు. ఇదే నెలలో వన భోజనాలు జరుగుతాయి. ఉసిరిక లేదా ఇతర చెట్ల కిందైనా భోజనం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదంటారు. అంతేకాదు వేకువజామునే ఆచరించే చన్నీటి స్నానం వెనుక కూడా ఆరోగ్య సూత్రం దాగి ఉంది. ఉదయాన్నే కురిసే మంచులో, తొలిజాములో చేసే పూజాధికాలతో జీవనాడులు ఉత్తేజితమవుతాయని వైద్యులు తెలుపుతున్నారు..

దీపం..దోష నివారణ:- కార్తీకపౌర్ణమి నాడు దీపాలు వెలిగించడం ద్వారా కొన్ని రకాల దోషాలను నివారించుకోవచ్చనని కార్తీక పురాణం చెబుతోంది. రాహు దోషం తొలగిపోవాలంటే 21 దీపాలు, శని దోషం పోవాలంటే 9 దీపాలను వెలిగించాలని పండితులు చెబుతున్నారు. అలాగే గురు దోషానికి 33, దుర్గాదేవికి 9, ఈశ్వరునికి 11 దీపాలు, మాంగట్యదోషానికి 21, పుత్ర దోషానికి 51, సర్పదోషానికి 48, కాలసర్ప దోషానికి కళత్ర దోషానికి 108 దీపాలను వెలిగించడం మంచిదని పురోహితుల హితోక్తులు..దీపారాధనకు దూది ఒత్తులను ఉపయోగిస్తే వంశాభివృద్ధి, శుభ ఫలితాలు చేకూరుతాయని, అరటి, తామరవత్తులను ఉపయోగిస్తే పుత్ర శాపం తొలగి పాపాలు హరిస్తాయని నమ్మకం. కార్తీకపౌర్ణమి రోజు సాయంత్రం ఆరు నుంచి తొమ్మిది గంటల మధ్య మాత్రమే మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగించాలని సూచిస్తున్నారు..

కార్తీకదీపం..క్రాంతి స్వరూపం:- అంధకారాన్ని ఛేదించి వెలుగును ప్రసాదించే దివ్య జ్ఞాన మార్గం.. అందుకే "తమసోమా జ్యోతిర్గమయ" అని వేదం ఘోషించింది.. చీకటిని తిడుతూ కూర్చునే కన్నా ఓ చిన్న వత్తిని వెలిగించాలని పెద్దలు ఎప్పుడో ఉద్భోధించారు. గురువులు చెప్పిన మాటలకు అనుగుణంగా భావి తరాలకు నేటి తరం బాటలు వేస్తోంది. బుధవారం నుంచి ప్రారంభమయ్యే కార్తీకానికి మహిళలు సంప్రదాయాలకు పెద్దపీట వేసి స్వాగతం పలుకుతున్నారు..

రాష్ట్రస్థాయి సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థినికి ఘన సన్మానం..!

పెద్దకడబూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్తః మండల కేంద్రమైన పెద్దకడబూరు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న మేఘన అనే విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి సెమినార్లో పాల్గొనడం అభినందనీయమని ఆ విద్యార్థిని ప్రతిభ పాఠశాలకే గర్వ కారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ రాజేశ్వరి అన్నారు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ చేతులు మీదుగా "క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్" అనే అంశంపై రాష్ట్ర స్థాయి సెమినార్ బీతీ లో పాల్గొన్న విద్యార్థిని మేఘనకు ప్రశంసా పత్రం,మెడల్ ను అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ "మనమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉన్నామని కాబట్టి మన విద్యార్థులు క్వాంటం మెకానిక్స్ అనే అంశంపై ఇప్పటి నుంచే ఆసక్తిని పెంపొందించుకొని భవిష్యత్తులో మంచి సృజన శీలురుగా ఎదగాలని సైన్స్ పరిశీలన,చిన్న చిన్న ప్రయోగాల ద్వారా నేర్చుకోవాలని, ప్రతిదాన్ని లాజికల్ గా ఆలోచించి సృజన శీల పౌరులుగా ఎదగాలని ,మారుమూల గ్రామం నుంచి జిల్లా స్థాయిలో మేఘన, వీరేంద్రలు పాల్గొనడం అభినందనీయమని,మన పాఠశాల విద్యార్థిని అయిన మేఘన జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ,అలాగే రాష్ట్రస్థాయిలో పాల్గొనడం మన పాఠశాలకు గర్వకారణం అని ,ఈ అమ్మాయిని స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల విద్యార్థులు మరింత ప్రతిభ కనబరచాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మేఘన,వీరేంద్ర లను ప్రోత్సహించి, గైడ్ టీచర్స్ గా వ్యవహరించిన రఘు, సువర్ణ జోషి, విజయ్ కుమార్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ, సైన్స్ ఉపాధ్యాయులను కూడా అభినందించారు. పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఏ జీఓపై సవరణలు కావాలి

కర్నూలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త : డి ఏ ఇచ్చామని ఘనంగా చెబుతున్నారే కానీ ఆ మొత్తాన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ లో ఇస్తాం అనడం ఎంతవరకు సమంజసం.. అని ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం పునర్ ఆలోచించుకుని ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డి ఏ అరియర్స్ వెంటనే ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు. నాలుగు విడతల డీఏల విషయంలో విషయంలో ముఖ్యమంత్రి జరిపిన సమావేశంలో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను వివరించి ముఖ్యమంత్రి, తొలి విడతగా ఒక డీఏను దీపావళి పర్వదినాన ప్రకటించారు. అక్టోబర్ 20న ప్రభుత్వం డీఏకు సంబంధించిన జీఓ నం. 60ను విడుదల చేసింది. అయితే, సంఘాల చర్చల్లో ప్రస్తావన లేని కొన్ని అంశాలను ఈ జీఓలో చేర్చడం ఉద్యోగుల్లో ఆందోళనకు దారి తీసింది. ముఖ్యంగా, 2024 జనవరి 1 నుండి 2025 సెప్టెంబర్ 30 వరకు రావలసిన డీఏ అరియర్స్‌ను ఉద్యోగి రిటైర్ అయ్యే నెలలో మాత్రమే చెల్లిస్తామని పేర్కొనడం, ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. ఈ నేపథ్యంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర కార్యవర్గం మరియు ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకత్వంలో (కామ్రేడ్ ఏ. విద్యాసాగర్ నేతృత్వంలో) సిఎంఓ కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ జీఓలో మార్పులు అవసరమని, ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే అంశాలను తొలగించాలని కోరారు. దీనిపై రాష్ట్ర ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని, త్వరలో సవరించిన జీఓ విడుదల అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఇన్‌చార్జ్ అధ్యక్షులు బి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

ప్రతి ఇంట చీకట్లు తొలగి వెలుగులు నిండాలి

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త : ప్రతి ఇంట చీకట్లు తొలగి వెలుగులు నిండాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.కర్నూలు నగరం లోని తన స్వగృహంలో ఆమె సోమవారం దీపావళి పండుగను కుటుంబసభ్యులతో కలిసి జరుపు కున్నారు.ఆమె స్వయంగా దీపాలు వెలిగించారు. పటాసులు కాల్చారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలందరికి,దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ దీపావళితో ప్రజల కష్టాలు, చీకట్లు తొలగి వారి జీవితాల్లో ఆనందం,ఐశ్వర్యం నిండాలని ఆ ఏడుకొండలస్వామిని వేడుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ,భువనేశ్వరమ్మ,చిన్నారులు పాల్గొన్నారు.

విశ్రాంత ప్రొఫెసర్ డా.పాటిల్ సూర్యనారాయణరెడ్డి మృతి

- మృతి పట్ల నివాళులు అర్పించిన నాయకులు, అభిమానులు

దేవనకొండ, అక్టోబరు21, ప్రభాతవార్త; మండలంలోని తెర్నెకల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యేలు కీ.శే.పాటిల్ శేషిరెడ్డి, కీ.శే.పాటిల్ నీరజారెడ్డిల పెద్ద అన్న విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ పాటిల్ సూర్యనారాయణరెడ్డి(83) మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఈయన కీ.శే. పాటిల్ సోమిరెడ్డి, కీ.శే.పాటిల్ శేషమ్మ దంపతుల పెద్ద కుమారుడు. ఈయన పెద్ద చదువులు చదివి వైద్య విద్యను అభ్యసించి ముంబాయిలోని చైనా ఆసుపత్రిలో 30 సంవత్సరాలుగా ప్రొఫెసర్గఆ పనిచేసి పదవీ విరమణ పొందారు. సొంత గ్రామంలో ఎనలేని సేవలు అందించాడు. గుళ్లు, గోపురాళ్లు కట్టిస్తూ ప్రజల మనస్సులో శాశ్వతంగా నిలిచిన మహానీయుడికి గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కీ.శే.శివభూషణ్‌రెడ్డి కుమారుడు పాటిల్ తిరుమలరెడ్డి (సాఫ్ట్‌వేర్, పూణే) ఎంపీటీసీ నామాల శ్రీను, మాజీ ఎంపీటీసీ కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, పాలాక్షిరెడ్డి, కోటిరెడ్డి, వైసీపీ నాయకులు యేసేపు, నాగరాజు, మేఘన్న, ఎధుంజయ్, గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

లబో..దిబో.. మన్న మొక్క జొన్న రైతులు..!

: ఉస్సుమంటున్న రబీ రైతులు : పొలాల్లో కలుమొక్కతో కుస్థిదవడుతున్న రైతులు

కోవెలకుంట్ల, అక్టోబరు 21, ప్రభాతవార్త : కుండ పోత వర్షముతో మొక్క జొన్న రైతులు లబోదిబో అంటు రోడ్లపై అరబెట్టిన మొక్కజొన్న విత్తనాలు తడిచి ముద్దుకావడములో లబోదిబో అంటు వాటిని ట్రాక్టర్లకు ఎత్తుకోలేక నానా ఇవస్థలు పడ్డారు. అలాగే కుండ పోత వర్ష కురువడముతో పోలాల్లో కలుపు మొక్కలతో కుస్థి పడుతునంన రైతులు ఉస్పురుమంటు ఇళ్లకు చేరుకున్నారు. బంగాళాఖాతములో ఏర్పడిన అల్పపీడనము వాయుగుండములో మారడముతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా కుండ పోత వర్షాలు పడ్డాయి. మద్యహ్నాము ఉన్నటుండి బారీ వర్షము కురువడమురాత్రి 7గంటు దాటిఇన కూడా వర్షము దచ్చికోట్టుతుంది. నంద్యాల వీదుల్లో డ్రైనేజి కాలుల్లోని మురికి నీరు వర్షము దెబ్బకు రోడ్డ వెంట చేలేరులను తలపించింది. అలాగే కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో చాలా వరకు ఖరీప్ సీజన్‌లో రైతులు ఉయ్యాలదవాడ,సంజామల, దొర్నిపాడు, కొలిమిగుండ్ల, అవుకు బనగానపల్లె మండలంలో కూడ రైతులు విస్థారంగా మొక్క జొన్న సాగు చేశారు. వాటిని యంత్రాల సహాయంతో కోయించి రోడ్ల మీద విత్తనాలనుఅరుబెట్టారు. అయితే మంగళవారము మద్యహ్నాము ఉంటుంది. కుండ పోత వర్షం కురువడముతో రైతులు వాటిపై పట్టలు కప్పడానికి మరికొంత మంది విత్తనాలను ట్రాక్టర్ల సహాయంలోఇళ్లకు చేర్చాడానాకి నానా యాతనలు పడ్డాయి ఈతరుణంలో చాల వరకు విత్తనాఉల తడిముద్ద అయ్యాయని రైతులు వాపోల తున్నారు. ఇక రబీ కోసం ఉంచి పోలాల్లో పిచ్చి మొక్కలు విపరీతముగా పెరగడముతో రైతులు వాటిని తొలగించుకోవడానిక నిత్యము కుస్థి పడుతున్నారు. కూలీలకు పూర్తిగా డిమాండు పెరగడముతో ఉదయం 8గంటల నుండి మద్యహ్నాము 2గంటలకే రూ 350 రూపాలు కూలీలెకు చెల్లివలసిరన దుస్థితి దాపురించింది. అయిన సరే రైతులు వాటిని తొలగించుకోవడము ఎన్ని వందుల కూలీలు అయిన పెట్టుతున్న తరుణంలో ఉన్నంటు కుండ పోత వర్షము కురువడముతో రైతులు పరిస్థితి అగమ్యగోచరముగా తయారు అయింది. రబీ సీజన్ ముగిస్తుదో అనే నలత రైతుల మదిలో మొదలుతుంది. మంగలవారము కురిసి వర్షానిక పోల

ఉద్యోగుల డిమాండ్లపై సి.ఎం.స్పందన హర్షణీయం

- ఏపీ ఎన్జీవోస్

నందికొట్కూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగుల డిమాండ్లపై సాను కూలంగా స్పందించడం హర్షణీయమని ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎన్జీఓ భవనం నందు జరిగిన సమావేశంలో అధ్యక్ష కార్యదర్శిలు రాముడు, సత్యనారాయణ మాట్లాడుతు దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం 60 రోజులలో హెల్త్‌కార్డుల వ్యవస్తను సక్రమంగా నడిపించేందుకు కమీటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరివీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులు వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని సి.ఎం.ప్రకటించడంపై నాయకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. దాదాపు ఐదు సంవత్సరాల తరువాత జరిగిన స్నేహాపూర్వకమైన, గౌరవప్రదమైన హుందాతనంతో సి.ఎం.తో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో చర్చ జరగడం శుభపరిణామము అన్నారు.. చైల్డ్‌కేర్ లీవ్‌పై సి.ఎం.చేసిన ప్రకటన మహిళలకు భరోసా కలిగిందని, హెల్త్‌కార్డుల విషయంలో ప్యాకేజి రేట్లు పెండం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50వేల నుండి రూ.లక్షకు పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమ అయ్యేలా చూడటం, వైద్య సీలింగ్‌ను రూ.2లక్షల నుండి రూ.5లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ ఈహెచ్ఎస్ విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి సి.ఎం. ఆదేశించడం ఇవన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలని వారు తెలిపారు. ప్రాపర్టీ ట్యాక్స్ నుంచి మినహాయించడం, బకాయిలను రద్దు చేయడం, పిఆర్సీ కమిటీ ఏర్పాటు విషయంలోను 57వ మెమో ప్రకారం దాదాపు 11 వవేల మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్దతిలోకి తీసుకురావాలని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని, సమస్యలన్ని దశల వారిగా పరిష్కారిస్తామని కూటమి ప్రభుత్వం ఉద్యోగులలో భరోసా నింపిందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ చెంచన్న, ఉమెన్స్ వింగ్ కార్యదర్శి లత, జాయ్ట్ సెక్రటరీ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఈ డిప పొంగుతున్న ఉద్యమంపై నీళ్ళ చిలకరింపులా ఉంది..

నందికొట్కూరు, అక్టోబరు 21, పభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రకటించిన ఒక్క డిఏ పొంగుతున్న ఉద్యమంపై నీళ్ళ చిలకరింపులా ఉందని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గాదె రోశన్న విమర్శించారు. మంగళవారం జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగు లకు ఇవ్వవలసిన పి.ఆర్.సి. నాలుగు డిఏ లు, దాదాపు రూ.30 వేల కోట్ల రూపాయల బకాయిలు, ఈ బకాయిలలో రిటైర్డ్ అయిన ఉద్యోగుల యొక్క గ్రాట్యూటీ, పి.ఎఫ్, ఎపిజిఎల్ఐ, జిఐఎస్,మొదలగు అరియర్స్‌తో పాటుగా ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగుల యొక్క సరెండర్ లీవ్, పిఎఫ్‌లోన్లు, ఏపి జిఎల్ఐ ఫైనల్ బాండ్ల చెల్లింపులు, జిఐఎస్ చెల్లింపులు, అలాగే గత పిఆర్సీ నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు ఇంతవరకు సిపిఎస్ ఉద్యోగుల ఖాతాల్లో వేయకుండా ప్రభుత్వం దారి మళ్ళిస్తున్న 10శాతం మ్యాచింగ్ గ్రాంట్లు మొదలగునవి, అలాగే ఇవికాక ఆర్థికేతర డిమాండ్స్ అలాగే ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రధానంగా ఉపాధ్యాయులకు అయితే భోధనేతర పనుల భారం తొలగించాలని, కానీ ప్రభుత్వం గ్రూప్‌ఆఫ్ మినిస్టర్లర్స్‌తో గుర్తింపు పొందిన 14 ఉద్యోగ సంఘాలతో మీటింగ్ ఏర్పాటు చేసి చివరికి సి.ఎం.కూడా సంఘం నాయకులతో మాట్లాడి కేవలం ఒక్క డిఏ ను మాత్రమే ప్రకటించడం అనేది ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఒక్క డిఏనే కాదు 2023 జూలై నుంచి రావలసిన పిఆర్సీ ఆలస్యం అయితే 30శాతం మధ్యంతర భృతి పెండింగ్‌లో ఉన్న రూ.30 వేల కోట్ల బకాయిలు, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను మరియు వాటి బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకాలను ఒక గాడిలో పెట్టి ఆ తరువాత మీకు పిఆర్సీ ఇవ్వడాన్ని ఆలోచిస్తామని అని చెప్పడం దారుణమని, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఆపివేసి, ఉచితాలను కట్టిపెట్టి ఆర్థిక వ్యవస్థతను గాడిలో పెట్టాల్సిన అవసరం ఏంతైన ఉందన్నారు. ఈనెల 7వ తేదీన ఫ్యాప్టో పిలుపుతో ఉద్యమానికి రెండో అడుగు పడిందని, దీనికి కలిసి రావలసిన తరుణమంలో జేఏసిని కూడా కూటమి ప్రభుత్వం తెలివితో ఒక్క డిఏ ప్రకటించి పెద్ద ఉద్యమానికి అడ్డుకట్టు వేసేందుకు కుట్రపన్నిం దన్నారు. 2026లో మరోక ఉద్యమం తప్పదని ఆయన తెలిపారు.

నందికొట్కూరు క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ఒఎస్ శంకర్ మృతి

పగిడ్యాల, అక్టోబరు 21, ప్రభాతవార్త : కర్నూలు ఎస్ఆర్‌బిసి క్వాలిటీ కంట్రోల్ డివిజన్ -1, పరిధిలోని నందికొట్కూరు ఎస్ఆర్‌బిసి క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్ -3,లో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న సూగూరి శంకర్ (47) మృతి చెందారు. కొంత కాలంగా ఆనారోగ్యానికి గురైన సూగూరు శంకర్ మండలం బీరవోలులోని ఆయన స్వగృహ:లో ఆదివారం రాత్రి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఆయనకు భార్య కృష్ణవేణి, కుమారుడు బాలవర్ధన్, కూతురు అర్చన వున్నారు. శంకర్ మృతి చెందిన సమాచారం తెలియడంతో సోమవారం ఎంఎల్ఏ గిత్త జయసూర్య శంకర్ భౌతికకాయం సందర్శించి పూలమావేసి నివాళ్ళుఅర్పించారు. అదేవిధంగా రాష్ట్రపౌరసరఫరాల కార్పోరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు, నందికొట్కూరు ఎస్ఆర్‌బిసి క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్ -3, డిఈఈ వెంకటేష్ నాయక్, పగిడ్యాల మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు, నీటితీరువాసంఘం డైరెక్టర్ గుంపుల రామకృష్ణుడు సూగూరి శంకర్ భౌతికకాయం సదర్శించి పూలమాలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. శంకర్ మృతికి సంతాపంతోపాటు ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. నందికొట్కూరు ఎస్ఆర్‌బిసి క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్ -3, డిఈఈ వెంకటేష్ నాయక్ శంకర్ కుటుంబసభ్యులను పరమార్శించి వారిని ఓదార్చారు. శంకర్ అంతిమ సంస్కార యాత్రలో పగిడ్యాల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేశ్వర్లు లక్ష్మాపురం మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి గోవిందు, నందికొట్కూరు నియోజవర్గం తెలుగు యువత ప్రధాన కార యదర్శి ముసలమడుగు మల్లికార్జున గౌడు, అల్లూరు వెంకటస్వామి, సీనియర్ సహాయకులు అద్దాకుల వెంకటస్వామి, కుటుంబసభ్యులు బందుమిత్రులు గ్రామస్తులు కులమతాలకు అతీతంగా పాల్గొని చివరిసారిగా సూగూరి శకంర్‌కు కన్నీటివీడ్కోలు తెలిపారు.

ఎస్‌డీపీఐ అధ్వర్యంలో మనవార్డు-మన బాధ్యత

వెలుగోడు, అక్టోబరు 21, ప్రభాతవార్త : వెలుగోడు పట్టణంలోని ఎస్‌డీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ అధ్యక్షులు అరిఫ్ హుసేన్ అధ్వర్యంలో మనవార్డు-మన బాధ్యతపై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి సంబందించిన పోస్టర్లను నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గౌస్‌మోహిద్దీన్, ఉపాధ్యక్షులు హఫీజ్ షఫీ, కార్యదర్శి తౌసీఫ్‌ల చేతుల మీదుగా విడుదల చేశారు. అయన మాట్టాడుతూ పార్టీ అదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరుతున్నాయా లేదా అంశంపై సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. అందులో భాగంగా మంగళవారం వెలుగోడు పట్టణంలోని 10వ వార్డులో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎస్‌డీపీఐ ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. తమ పార్టీ విధి, విధానాలను చూసి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. అబ్దుల్ మోయిన్, మునీర్‌బాషా, సయ్యద్ ఫజిలుల్లా, సద్దాం హుసేన్, ఫయాజ్, అయూబ్ బాషా పాల్గొన్నారు.

ఆదోని డివిజనల్ స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలు ప్రారంభం

- విద్యార్థులు క్రీడల్లో రాణించాలి - ఎస్ఎంకేవీ హెచ్ఎం రామాంజనేయులు

మంత్రాలయం, అక్టోబరు21, ప్రభాతవార్త; ఆదోని డివిజనల్ స్థాయి అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలు మంత్రా లయం మండలం విద్యానగర్ ఎస్ఎంకేవీ గవర్నమెంట్ హైస్కూల్‌లో ప్రారంభ మయ్యాయి. ఈ పోటీల్లో ఆదోని డివిజన్‌లోని వాలీబాల్ క్రీడాకారులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంకేవీ హెచ్ఎం రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల్లో క్రీడా కోటాను ప్లేయర్స్ వినియోగించు కోవాలన్నారు. లక్ష్మీకాంత్, ఆదోని డివిజన్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కవిరాజు, సీనియర్ పీడీలు ఖలీల్, నరసింహులు, నరసింహరాజు, సతీష్, గోపాల్, రాజారాం, సూరజ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

పోలీసు అమర వీరులు త్యాగాలు మరువలేనివి

గోనెగండ్ల, అక్టోబరు 21, ప్రభాతవార్త : పోలీసు అమరవీరులు త్యాగాలు మరువలేనివని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో మంగళవారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీదుల్లో పోలీసులు ర్యాలీ చేపట్టారు.దేశం కోసం పోలీసులు చేసిన త్యాగాలను ఈ సందర భంగా వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్‌లో మండలస్థాయి క్రీడాపోటీలు

పాములపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్తః

పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి క్రీడాపోటీలు 22వ తేది నుండి నిర్వహిస్తున్నట్లు ఎంఈవో బాలాజీ నాయక్, పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్‌లు తెలిపారు. బాలాజీ నాయక్ మాట్లాడుతూ మండలస్థాయి క్రీడల పోటీల్లో వివిధ రకాల క్రీడాపోటీలు ఖోఖో, కబడ్డీ, చెస్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆత్మకూరు డివిజన్‌స్థాయి క్రీడా పాటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

శ్రీరాముడి ఔదార్యం యావత్ప్రపంచానికి ఆదర్శం

జూపాడుబంగ్లా,అక్టోబరు 21,ప్రభాతవార్త: శ్రీరాముడి ఔదార్యం మావత్ప్రపంచానికి ఆదర్శమని, శ్రీరాముడు చూపించిన కరుణ, దాతృత్వం, క్షమాగుణం, ఆసూయ లేనితనం, సకల ప్రాణుల హితాన్ని కోరే గుణం, మానవులపైనే కాక పశుపక్షాదులపై దయ కలిగి ఉండడం ఇతరులు చేసిన ఉపకారాన్ని గుర్తించడం మొదలైన గుణామానవజాతి మనుగడకు అవసమైన గుణాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్,మల్లు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలోని శ్రీరామాలయం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, ధర్మప్రచారకులు జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండు బాలమద్దిలేటి, పారిశ్రామికవేత్త బి.పద్మనాభయ్య, తితిదే ధర్మప్రచార మండలి సభ్యులలు పి.రామచంద్రుడు, డి.సుధాకర్, ఎన్.రాముడు, బాలకృష్ణ, ఉప సర్పంచ్ కె.చెన్నారెడ్డి, కె.గోపాల్‌రెడ్డి, డి.చిన్న నరసింహులు, కుమ్మరి మధు పాల్గొన్నారు.

పురుగుల మందు పిచికారి చేస్తు రైతు మృతి

- గ్రామంలో పండుగరోజు విషాదం

బేతంచెర్ల, అక్టోబర్ 21, ప్రభతవార్తః మండల పరిధిలోని సీతారామపురం గ్రామానికి చెందిన బొడ్డుబోయిన వెంకటరమణ (40) అనే రైతు క్రిమి సంహారక పురుగుల మందు పిచికారిచేస్తు పండుగరోజు మృతిచెందడంతో గ్రామంలో మంగళవారం విషాదం అలుముకుంది. వివరాల మేరకు వెంకటరమణ తాను సాగుచేసిన కందిపంటకు పురుగులమందు పిచికారిచేయడంలో భాగంగా ఒకడ్రమ్ పురుగులమందు కొట్టిన తరువాత మరో డ్రమ్ము కొడుతూ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. పండుగరోజున గ్రామంలో యువరైతు మృతిచెందడం పట్ల రైతులు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. మృతునికి భార్య శకుంతల, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల నందు పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

ఫవర్ గ్రిడ్ కోసం సారవంతమైన భూములు లాక్కోవద్దు

ఆలూరు,అక్టోబరు 21,ప్రభాతవార్త: ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో రైతుల నుండి ఫవర్‌గ్రిడ్ కోసం సారవంతమైన భూములను లాక్కోవద్దని ఏపిరైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి,రామకృష్ణ, జిల్లా నాయకులు హానుమంతు మాట్లాడుతు మనేకుర్తి గ్రామంలో రైతులు వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతున్నారని,గ్రామంలో సాగు భూములు తక్కువగా ఉన్న ఇంకుడు గుంతల ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌తో ఏడాదికి రెండు పంటలు పండే సారవంతమైన భూములను ఫవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రభుత్వ సహకారంతో పవర్‌కరగిడ్ నిర్మాణం చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పత్రిక పక్రటనలో 74మంది రైతుల నుండి 192 ఎకరాలు భూసేకరణ చేస్తున్నట్టు 2025 ఆగష్టు25న ప్రాథమిక ప్రకటన ఇచ్చారన్నారు. గ్రామంలో తహసిల్దార్, ఆర్డీవో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో రైతులందరు సాగులు ఇవ్వబోమని మాజీవనాధారం వ్యవసాయం తప్ప మరోకటిలేదని వ్రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పత్రిక ప్రకటనలో కూడా సమగ్ర వివరాలు లేకుండా రైఉలను మభ్యపెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. రైతు సంఘం జిల్లా నాయకులు కోటకొండ సూరి, ఆంజినేయులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, మనేకుర్తి రైతులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా పర్యవేక్షణ కమిటీ తోడ్పాటు

నంద్యాల హాస్పటల్,అక్టోబరు 21,ప్రభాతవార్త: పేద ప్రజల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రజా పర్యవేక్షణ కమిటీ నిరంతరం తోడ్పాటు అంధిస్తుందని నిర్వా హకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని నూనెపల్లి ఏపి ప్రజా పర్యవేక్షణ కమిటీ కార్యాలయం నందు నంద్యాల జిల్లాలోని స్వచ్ఛంధ సంస్థల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపి రాష్ట్ర ప్రజా పర్యవేక్షణ కమిటీ మరియు లాంప్ కో ఆర్డినేటర్ బాస్కర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ఉన్న స్వచ్ఛంధ సంస్థలు ఒక చోట సమావేశం కావడం సంతోషకరమని, పేద ప్రజల అభివృద్ధి కొరకు పాటు పడాలని అలాగే ప్రభుత్వం నుంచి వచే పథకాలు వివరించి అధికారుల ద్వారా ప్రజలకు చేరే విధంగా ఎన్.జి.వో.లు సహకరించాలని కోరారు. అంతే కాకుండా ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ,మారుమూల ప్రాంత ప్రజలకు అందేలా చూడాలని వవేదిక ద్వారా ఆయన పిలుపు నిచ్చారు. స్వచ్ఛంధ సంస్థలు అధికారుల సమాకారంతో భాగా పని చేయాలనికమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు సామేలు, సుబ్బరాయుడు, బర్నబాస్, మస్తాన్‌వలిచ లక్ష్మి,, తేజోమై, అరుణ, స్వాతి, ప్రసన్నకుమారీ, లక్ష్మిదేవి, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పది ఫ్యాన్లు విరాళం

మహానంది, అక్టోబర్ 21, ప్రభతవార్తః మహానందీశ్వరస్వామి దేవస్థానంలో 10 ఫ్యాన్లు ఏర్పాటు చేసేందుకు దాత సహకారం అందజేసినట్లు ఏఈవో మధు తెలిపారు. మంగళవారం బెంగుళూరుకు చెందిన పురుశోత్తమరాజు అనే భక్తుడు రూ.20 వేలు విలువచేసే పది ఫ్యాన్లు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సూప రింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధులకు తప్పనిసరిగా హాజరుకావాలి

రుద్రవరం, అక్టోబర్ 21, ప్రభాతవార్తః సచివాలయ సిబ్బంది విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ భాగ్యలక్ష్మీ అన్నారు. మంగళ వారం ఆమె మాట్లాడుతూ మండలంలోని కోటకొండ గ్రామ సచివాలయాన్ని తనిఖీచేశామన్నారు. బయో మెట్రిక్, సర్వేలను పలురికార్డులను తనిఖీచేసి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి కొందరు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించి సమయానికి హాజరుకావడం లేదన్నారు. ఇలా విధులకు సమ యానికి హాజరుకాకపోతే సిబ్బందికి మెమోలు వెంటనే జారీచేస్తామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చర్ యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో వెంట విఆర్వో గురుస్వామి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు,21,ప్రభాతవార్త శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు పల్నాడు వాస్తవ్యులు కె.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును, పర్యవేక్షకులు కె.అయ్యన్న కు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

రేపు ఉప్పర్లపల్లికి ఎమ్మేల్యే కేఈ రాక

తుగ్గలి,అక్టోబరు 21,ప్రభాతవార్త: మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామం బోడబండ శ్రీతిమ్మప్పస్వామిచ శ్రీపక్కీరప్ప స్వామి క్షేతం నందు నూతనంగా నిర్మించిన కోదండ రామ ఫిరమిడ్ ధ్యాన మందిరం శ్రీశ్రీశ్రీ స్వామి సదానంద గిరి మహారాజ్ (110 సంవత్సరాల హిమాలయ యోగి) వారి స్వర్ణ హస్తములచే ప్రారంభించడం జరుగుతుందని నిర్వాహాకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ పాల్గొంటారని శ్రీకోదండ రామ ఫిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణ దాత సింగంశెట్టి గురునాథ్, పిరమిడ్ నిర్వాహాకుడు శ్రీపక్కీరప్ప స్వామి ఆలయ ధర్మకర్త ఉప్పర్లపల్లి సోసైటి చైర్మన్ అప్పా వేణుగోపాల్, అప్పా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నీలా మనోహర్, రామునాయక్ పాల్గొన్నారు.

వీరుడా వందనం..నీ స్ఫూర్తికి సలాం



తుగ్గలి,అక్టోబరు 21,ప్రభాతవార్త: దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్దంలో విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని తుగ్గలి ఎస్సై బాలనరసింహులు అన్నారు. మంగళవారం పోలీసు అమర వీరుల దినోత్సవం సంధర్భంగా మండల పరిధిలోని మారెళ్ళ గ్రామానికి చెందిన కార్గిల్ యుద్దంలో అమరుడైన యుద్ధ వీరుడు వవేపదిన్నె ధనుంజయ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఎస్సై మాట్లాడుతు యుద్దంలో పోరాడిన ప్రతి సైనికుడి సేవలు స్మరించుకుంటూ దేశానికి రక్షణ ప్రజ లకు భరోసా ఇచ్చిన అమరవీరుల త్యాగాలు వృధా కావన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా సమాజం లో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణ త్యాగం చేయడానికి కూడా పోలీసులు చేయడా నికి కూడా పోలీసులు వెనుకాడరని కొనియాడారు. తీవ్రవాదం ఉగ్రవాదం, మతత్వధోరణిలో సంఘ విద్రోహాశక్తులు హింసలకు పాల్పడుతాని ఇలాంటి శక్తులను ఎదుర్కోంటు ఎందరో పోలీసు సోదరులు వీరమరణం పొందారని, పోలీసు త్యాగాలు మరువలేనివన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను తక్కువ చేసి మాట్లాడడం సరికాదు

- వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి

హాలహర్వి, అక్టోబరు21, ప్రభాతవార్త; ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనలో భాగంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సమస్యలపై ప్రధానమంత్రికి వినతి పత్రం అందించారని, ఈ విషయంపై ఎమ్మెల్యేను ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి తక్కువ చేసి మాట్లాడడం సరికాదని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఎమ్మెల్యే విరుపాక్షికి హిందీ, ఇంగ్లీష్ వస్తుందా అని హేళన చేసి మాట్లాడడం తగదన్నారు. మీరు వాల్మీకుల సమస్యలను పట్టించుకోరు.... వాల్మీకుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే ఎమ్మెల్యేను తక్కువ చేసి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే విరుపాక్షి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారని వారు తెలిపారు. ఎమ్మెల్యే విరుపాక్షికి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందని, ప్రజాదరణ చూసి ఓర్వలేకనే టీడీపీ నాయకులు ఎమ్మెల్యే విరుపాక్షిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ హేళన చేయడం సరికాదని హితవు పలికారు. వైఎస్సార్సీపీ సీనియర్

కురిసిన వాన.. నేలకొరిగిన వరి

- వంద ఎకరాలకుపై నేలకొరిగిన వరిపంట
- తడిచిన మొక్కజొన్న ధాన్యం

రుద్రవరం, అక్టోబరు 21, ప్రభాతవార్తః
అతివృష్టి అనావృష్టితో ప్రతిఏడాది రైతులు ఏదో ఒకవిధంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, మినుము పంటలను సాగుచేసి తీవ్రంగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, వరి, మినుము, మిరప, పత్తి తదితర పంటలు సాగుచేశారు. ఖరీఫ్ సాగుచేసిన మొక్కజొన్న, మినుము పంటలు పండి కోత దశలో భారీవర్షాల కారణంగా రైతులు పంటలను ఇంటికి చేర్చుకునే సమయంలో పంటలు పూర్తిగా తడిచి రైతులు తాము పెట్టిన పెట్టుబడులు కూడ రాక పూర్తిగా నష్టపోయారు. మొక్కజొన్న పంటల కోతప్రారంభమై పదిరోజులు గడుస్తున్నా రోడ్లపై, పొలాల్లో మొక్కజొన్న ధాన్యం అరక భారీవర్షాలతో తడిచి మొలకలెత్తుతున్నాయి. అలాగే ధాన్యం వర్షానికి తడవడం వల్ల రంగుమారడంతో ధాన్యంను కొనుగోలుచేయడానికి వ్యాపారస్థులు ముందుకు రావడం లేదు. దాదాపు నెల రోజుల నుంచి ప్రతిరోజు వర్షాలు సమయం సందర్భం లేకుండా కురుస్తుం డడంతో మొక్కజొన్న జొన్న పంట అరబెట్టడానికి అలాగే రోడ్లపై రైతుల టార్పిలిన్ పట్టలను కప్పి కుప్పలు పోసి వర్షం ఎప్పుడు తగ్గుతుందా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే వారి ఆశలను అడియాశలుచేస్తు ప్రతిరోజు వర్షం ఏదో ఒక సమయంలో వస్తూనే ఉంది. గత నాలుగు రోజుల నుంచి మండలంలోని పలు గ్రామాల్లో కురుస్తున్న



భారీవర్షాలకు రైతులు సాగుచేసిన వరి కంకిదశలో, మరికొన్నచోట్ల కోత దశలో ఉండగా గాలి, భారీవర్షాల దాటికి దాదాపు మండలంలోని 100 ఎకరాలకుపైగా వరి నేలకొరిగింది. దీంతో రైతులు వరిగిన వరి పంటను కూలీల సహాయంతో కట్టలు కట్టిస్తున్నారు. ఇలా వరి, మొక్కజొన్న పంటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రోడ్లపై అరబెట్టిన మొక్కజొన్నధాన్యం ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. నేలకొరిగిన వరిపంటకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని అయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి

- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు విద్య, అక్టోబర్ 21, ప్రభతవార్తః
ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని సంకల్‌బాగ్‌లో ఉన్న టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్ నివాసలంలో దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెకటేష్, మంత్రి టీజీ భరత్‌తో పాటు వారి కటుంబ సభ్యులు పాల్గొన్నారు. దీపావళి వేడుకల నేపద్యంలో వారి నివాసం సందడిగా మారి ప్రత్యేక దీపాలంకరణతో టీజీ వెంకటేష్ నివాసం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దీపావళి వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. ఆమెరికా అధ్యక్షుడు నివాసంతో పాటు లండన్, ముస్లిం దేశమైన ఇండోనేషియాలో కూడ దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని వెల్లడించారు. చెడుపై మంచిని సాధించిన విజయానికి నిదర్శనంగా దీపావళి జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు పర్యటనకు దేశ ప్రధాని నరేంద్రమోడీ వచ్చినప్పటి నుంచి మంచి దీపావళి వేడుకలు మొదలయ్యాయని ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న జిఎస్టీ సంస్కరణల వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఆర్థిక ఉపశమనం కలుగుతుందని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మనరాష్ట్రంలో విశాఖపట్నంలో లక్షా 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో గూగుల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డాటా బేస్‌సెంటర్ ఏర్పాటు చేస్తుందని వివరించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చిరునామాగా మారుతుందని ఆయన వెల్లడించారు. కర్నూలు విషయానికొస్తే కర్నూలు పారిశ్రామికవార్డులో ఇప్పటికే రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన కన్ఫరేన్స్ అయిందని రానున్నరోజుల్లో మరో రూ.20 నుంచి రూ.30 వేల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందన్నారు. దీపావళి వేడుకలను పక్కనపెట్టి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అస్ట్రేలియా పర్యటనలో ప్రజల కోసం పనిచేస్తున్నారని గతంలో దసరా పర్వదినం సందర్భంగా తన స్థానికంగా ఉండకుండా జపాన్ పర్యటనకు వెళ్లి పెట్టుబడుల కోసం కృషిచేశారని వెల్లడించారు.

ఎంపీటీసీ కిడ్నాప్.

: పోలీస్ స్టేషన్లో భార్య ఫిర్యాదు.
ఆదోని రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త.
బైచిగేరి వైసీపీ పార్టీ ఎంపీటీసీ నాగభూషణ్ రెడ్డిని కిడ్నాప్ చేశారని భార్య విజయలక్ష్మి మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి తమ భర్త కనపడట్లేదని ఈనెల గతంలో వైసిపి పార్టీలో గెలిచి ఎంపీపీగా అయినా వ్యక్తిపై వైసిపి పార్టీని విడి బిజెపి పార్టీలో చేరడంతో ఆ ఎంపీపీ పై నేడు అనగా 22న ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ఉండడంతోనే కిడ్నాప్ చేసి ఉంటారని ఆరోపించింది.

అనాథ పిల్లలను వేధిస్తున్న సిబ్బంది

: సోకజ్ నోటీసులు ఇచ్చిన ఐసిడిఎస్ పిడి
కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త
కర్నూలు శిశు గృహం ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రత్యేక దత్తత కేంద్రం (శిశు గృహం) కర్నూలు నగరంలోని సి. క్యాంపు రైతు బజార్ వద్ద ఉంది. ఈ గృహంలో 5 సంవత్సరాల లోపు అనాథ పిల్లలు, తల్లిదండ్రులు వదిలేసిన చిన్నారులు ఉన్నారు. ఇటీవల అక్కడ జరిగిన ఘటనలు చలించివేసే విధంగా ఉన్నాయని, సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతి, చిన్నారులపై అమానుష ప్రవర్తన చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. మంగళవారం , నిర్వాహకురాలు పిల్లలను కొడుతున్నారని, భయపెడుతున్నారని, శిక్షలు విధిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే అవమానకర ప్రవర్తన, మానసిక వేధింపులు జరుగుతున్నాయని తెలిపారు. . ఈ విషయంపై బాధిత ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో కలకలం రేగింది. అధికారులు ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు. ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్దోష చిన్నారులను రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానికులు ఇలాంటి సేవా సంస్థల్లో అవినీతి, హింస చోటుచేసుకోవడం దారుణమని ఖండించారు. కలెక్టర్ ఏ. సిరి ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ మాట్లాడుతూ, "శిశు గృహంలో జరిగిన ఘటనపై విచారణ చేశాం. పిల్లలను కొట్టిన విషయమూ నిజమే. ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశాం. అవినీతి అంశంపై కూడా విచారణ కొనసాగుతోంది" అని తెలిపారు.

అధికారులతో సమీక్ష సమావేశం

: ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, మండల రైతులకు రబి సీజన్లో నీళ్లు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే బివి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ రవి సీజన్లో రైతులు పంటలు వేస్తే టీబీపీ కాలువ బంద్ అయితే నీళ్లు ఏ విధంగా వాడుకోవాలని అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్డీఎస్,టిబీపీ,గాజులదిన్నె, చిలకల డోనా,గురు రాఘవేంద్ర పూలచింత, పులికనుమ ప్రాజెక్టు నుండి నీళ్లు ఏ విధంగా వాడుకోవాలని అధికారులతో చర్చించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని అలాగే పెండింగ్ ప్రాజెక్టుల, ల్యాండ్ కోసం 150 కోట్లు రూపాయలు అవసరమని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందురా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 26 మంది బాధితులకు 9.68 లక్షల విలువ చేసి చెక్కులను ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ గడిచిన 16 నెలలోనే ఇంత అభివృద్ధి చేసి చూపించిన ఘనత మన చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆయన అన్నారు. బాధిత ప్రజలు ఎమ్మెల్యే బివి కి శాలువా పూల మాలతో సత్కరించి ధన్యవాదము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మార్కెట్ చైర్మన్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్,బందే నవాజ్,బసరకోడు వీరేంద్ర, నంబూరి సురేష్, తెదేపా నాయకులు బాధిత ప్రజలు పాల్గొన్నారు.

కార్తీక మాస ఉత్సవాలకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

బనగానపల్లె, అక్టోబర్ 21, ప్రభాతవార్తః
అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20వ తేది వరకు యాగంటి పల్లె శ్రీఉమామహేశ్వరస్వామి సన్నిధిలో ఈనెల 22 నుంచి జరగే కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొనాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి పాండురంగారెడ్డి, యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్‌రెడ్డిలు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు ఆహ్వానపత్రికను అందజేశారు.

మిశ్రమ పంటల సాగుకు ప్రోత్సాహం

– వలసల నివారణకు చర్యలు : జిల్లా కలెక్టర్
కర్నూలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :
జిల్లాలో మిశ్రమ పంటల సాగును ప్రోత్సహించి, పంట నష్ట నివారణ చర్యలు చేపట్టి, వలసలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన వ్యవసాయ అనుబంధ శాఖల సమీక్షా సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉల్లి, టమాటా, పత్తి, మిరప, శనగ వంటి పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు, రైతుల ఖర్చులు, గిట్టుబాటు ధరలు, పంట నష్టాలకు కారణాలు, నిల్వ సదుపాయాలు మరియు వాతావరణ పరిస్థితులపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులు నిర్ణీత సమయంలో పంటలు విత్తేలా అవగాహన కల్పించాల్సిందిగా, పంట మార్పిడి మరియు మిశ్రమ పంటల సాగు ద్వారా నష్టాలు తగ్గుతాయని వారిని ప్రోత్సహించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. ఆదర్శ రైతులు, రైతు సేవా కేంద్రాలు మరియు ఎఫ్‌పిఓల ద్వారా ఈ విషయాలను రైతులకు



చేరవేయాలని ఆమె సూచించారు. అధిక వర్షాలు లేదా వర్షాభావం వంటి పరిస్థితుల్లో కూడా పంట నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఉల్లి, టమాటో ప్రాసెసింగ్ యూనిట్లను పెంచి, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు రైతులకు పశుపోషణ రంగంలో రుణ సౌకర్యాలు కల్పించి, పాల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ చర్యల ద్వారా వలసలను నివారించి, కుటుంబాల ఆదాయం పెరగడంతో పాటు పిల్లల చదువులు నిరాటంకంగా సాగేందుకు అవకాశం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి.ఆర్.డి.ఎ పీడీ రమణారెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : డీఎస్పీ భార్గవి

- తండాలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు
- గ్రామానికి సేవ చేయడమే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్యం
- మాధవరంతండాలో 5కే రన్

మంత్రాలయం, అక్టోబరు21, ప్రభాతవార్త;
ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రతిఒక్కరి లక్ష్యమని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి పిలుపునిచ్చారు. దీపావళి పండగను పురస్కరించుకుని మాధవరంతండా గ్రామంలో ఎం.తాండ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కోసం 5కే రన్ నిర్వహించారు. అనంతరం తండాలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ భార్గవి, మంత్రాలయం సీఐ రామాంజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్లే క్యాన్సర్‌కు మొదటి కారకమన్నారు. మీరు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఉద్యోగం వస్తే గ్రామాన్ని మరిచిపోతారు కానీ, మాధవరం తాండా గ్రామస్తులు మాత్రం గ్రామాన్ని మర్చిపోకుండా కృషి చేస్తున్నారని

కొనియాడారు. తండాలో ముగ్గురికి ఎంబీబీఎస్ సీట్లు వచ్చినందుకు టీచర్ ఉద్యోగం సంపాదించిన తల్లిదండ్రులు విద్యార్థులను సన్మానించారు. ఈ అసోసియేషన్ తరపున డీఎస్పీ, సీఐ గ్రామంలోని పెద్దలను శాలువాలతో సన్మానించి మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. గ్రామంలో ప్రతిఒక్కరూ సహకరించలని కోరారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని జనపనారతో తయారు చేసిన బ్యాగులను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఒక లక్ష్యంతో ముందుకెళ్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అకాలవర్షంతో తడిసిపోయిన.. మొక్కజొన్న పంట

: అందోళన చెందుతున్న పగిడ్యాల మండల రైతులు
పగిడ్యాల, అక్టోబరు 21,ప్రభాతవార్త
పగిడ్యాల మండలంలో మంగళవారం మధ్యాహ్నం అకాలవర్షం వల్ల మొక్కజొన్న పంట తడిసిపోయింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు
పగిడ్యాల మండలం నెహ్రూనగర్, పి.ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, ఆంజనేనగర్, బీరవోలు, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, సంకిరేణిపల్లె, ఎం.గణపురం,ఎన్.గణపురం రైతు పల్లె మొదలగు గ్రామాలలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు మొక్కజొన్న పంట 6330 ఎకరాలలో సాగుచేశారు. వరి 2420 ఎకరాలు, కంది 230 ఎకరాలు, సోయాబీన్స్ 323 ఎకరాలు ఉల్లి 166 ఎకరాలు, పత్తి 169 ఎకరాలు, మిరప 160 ఎకరాలు, మినుము 50, ఎకరాలు, ఇతర పంటలు 298 ఎకరాలలో సాగుచేశారు. మడలంలో ఎక్కువశాతం రైతులు మొక్కజొన్న పంట సాగుచేశారు. మొక్కజొన్న పంటనూర్పిడి చేసి అరబెట్టుకొన్నారు. వర్షం వస్తుందనీ రైతులు ఊహించలేదు పంట నూర్పిడిచేసి పంటసాగుచేయని పొలాలు, ఖాళీ స్థలాలు, రోడ్లపైన పట్టాలువేసి మొక్కజొన్న పంట ఆరబెట్టకుని ఆరిన వాటిని కొంతమంది రైతులు గోడౌన్లకు తరలించాలని సిద్ధమయ్యారు, మరికోంత మంది రైతులు వ్యాపారస్తులకు అమ్మాలని ఆశిచారు. అయితే అకాలవర్షం పడటంతో రైతుల ఆశలు నిరాశలయ్యాయి దీనికితోడు రైతుల ఆశించిన మొక్కజొన్న దిగుబడి రాక, ధర అంతంమాత్రమే. ఈ సమయంలో వర్షం పడటం మొక్కజొన్న పూర్తిగా తడిసిపోవడం వల్ల " గోరుచుట్టుపైరోకలిపోటు " అనేచంద్రంగా రైతుల పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల మొక్కజొన్న పంట పూర్తిగా తడిసి నష్టంవాటిల్లింది. రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకుని మాజవతాభృక్పదంతో ఆలోచించి రాష్ట్రప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనావుందనీ రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

బడి ముందు ఇంత గలీజ్ ఏంది..!?

: రోడ్లపై మురికినీటినిల్వ
: దోమల నిలయాలుగా మురికి గుంతలు
: మురికినీటి పాలవుతున్న నిధులు

గ్రామాలాభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నారు. అయినప్పటికీ పల్లెసీమల్లో మూడు పువ్వులు, ఆరు కాయలుగా మురికినీటి గుంతలు, రోడ్లపై నిల్వ ఉన్న డ్రైనేజీ నీటి ప్రవాహాలు కనిపిస్తున్నాయి. సరస్వతి నిలయాలైన పాఠశాలల వద్ద కూడ మురికినీరు గుంటలు దర్శనమిస్తున్నాయి. పాఠశాలకు వెళ్ళడానికి పిల్లలు సర్కస్ పీట్లు చేస్తున్నారు.

ప్యాపిలి అక్టోబరు21 ప్రభాతవార్త:
మండలంలోని గోపాలనగరం గ్రామంలోని రోడ్లపై మురికినీరు ప్రవహిస్తున్నాయి. బడి ముందర మురికినీరు నిల్వ ఉండటంతో విద్యార్థులకు విష జ్వరాలు వస్తున్నాయని ప్రజలు చెప్పుతున్నారు. డ్రైనేజీ కాలువలు లేక పోవడం వల్ల ఇళ్ళ ముందు మురికినీరు నిలువ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాల్సిన గ్రామ సెక్రెటరీ ఉన్నారా లేరా అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య పనులలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గ్రామం మురికికూపంగా మారుతుందని వాపోతున్నారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలక మునుపే డ్రైనేజ్ కాలువలను నిర్మించి మురికినీటి నిల్వ గుంతలను నివారించాలని ప్రజలు కోరారు...

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి

: ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి

చిప్పగిరి, అక్టోబర్,21, ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కూటమి ప్రభుత్వాన్ని కోరు తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం చిప్పగిరిలో ఎమ్మెల్యే నివాస గృహంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికలలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని హామీని నెరవేర్చాలని కోరారు., వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని గత వారంలో వచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలసి విన్నవించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వాల్మీకులు అధిక శాతం ఉన్నారని, ఆర్థిక రాజకీయ సామాజిక రంగంలో వెనకబడి ఉన్నారని, దీంతో ఎస్టీ జాబితాలో కేంద్రం చేర్చి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా వాల్మీకులను ఎస్టీలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్లో వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు కూడా గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్రంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వాల్మీకులపై చొరవ చూపి ఎస్టీ జాబితాలో తక్షణమే చేర్చాలని కోరారు. రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పరిపాలన సాగిస్తున్నారు అయితే వాల్మీకులను ఓట్ల కోసం మాత్రమే చూస్తారా..? లేక వారి అభివృద్ధిని కూడా చూస్తారని ప్రశ్నించారు. తక్షణమే కేంద్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు.

దీపావళి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన టిడిపి సాంస్కృతిక విభాగం

కర్నూలు, హాస్పిటల్అక్టోబర్ 21 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ సాంస్క్ రృతిక విభాగం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పి. హనుమంతరావు చౌదరి, ఆర్గనైజర్ సెక్రటరీ లక్ష్మిపద్మ చౌదరి నేతృత్వంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. పూల బాణాలు కాల్చి, దీపాలు వెలిగించి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు చౌదరి మాట్లాడుతూ, "సత్యభామ దేవి నరకాసురుని సంహరించి సత్యం, ధర్మం విజయం సాధించింది. మనం కూడా మంచితనాన్ని పెంపొందించి దుర్మార్గానికి దూరంగా ఉండాలి" అన్నారు.